## 2

### విజయవంతమైన మీ వివాహానికి ...

# వివాహమును గూర్చిన దేవుని యొక్క సంకల్పమును అర్థంచేసుకొనుడి

ఒకడు విజయవంతమైన వివాహమును కలిగివుండుటకు కావలసిన సలహాలు సూచనల కొరకు ఆ వివాహ వ్యవస్థను నిర్మించినవాడును మరియు లోకము యొక్క సృష్టికర్తయైన దేవునివైపు తిరగవలసినవాడైయున్నాడు. ఆయనే మనలను సృష్టించాడు కాబట్టి మనకి మేలైనదేదో ఆయనకు తెలియును. ఆయనే వివాహమును సృష్టించాడు కాబట్టి ఆయన యొక్క ప్రణాళికను పాటించినట్లయితే అది విడాకులనే సమస్యను పరిష్కరించగలదు.

బహుశా వివాహాన్ని గూర్చియైన దేవుని యొక్క ఏకైక మేలైన వాక్యభాగము ఏదనగా, మత్తయి 19:3-9:

> పరిచర్యలు ఆయనను శోధింపవలెనని ఆయనయొద్దకు వచ్చి – ఏ హేతువుచేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడుగగా ఆయన – సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు – ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు.గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను. అందుకు వారు – అలాగైతే పరిత్యాగ పత్రిక నిచ్చి ఆమెను విడనాడమని మోషే యెందుకు ఆజ్ఞాపించెనని వారాయనను అడుగగా! ఆయన–మీ హృదయకాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి అలా జరుగలేదు. మరియు వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు, విడనాడబడినదానిని పెండ్లిచేసుకొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితో అనెను.

### యేసు వివాహము యొక్క శాశ్వతత్వమును గూర్చి బోధించెను

దేవుడు వివాహమును గూర్చి ప్రణాళిక చేసినట్లు, వివాహమనేది "మరణము వరకు విడువకుండా" ఉండవలసినదైయున్నది. మత్తయి సువార్త 19వ అధ్యాయములో పరిసయ్యులు యేసును ప్రశ్నించినప్పుడు విడాకులిచ్చుట న్యాయమేనా చెప్పులాగున ఆయనను ఇరుకున పెట్టవలెనని చూచిరి. వారు ద్వితీయోపదేశకాండము 24వ అధ్యాయములో ఒక మనుష్యుడు తన భార్యలో ఏదైన "అమర్యాదకరమైనది" కనిపించునప్పుడు ఆమెకు విడాకులు ఇచ్చుటను గూర్చి ధర్మశాస్త్రంలో చెప్పిన దానిని గూర్చి అడిగిరి. కొంతమంది రబ్బీలు ఈ వాక్యమును భార్యలో ఏదైనా భర్తకు ఇష్టములేనిది కనిపించినప్పుడు, ఉదాహరణకు ఆమె రొట్టెను మాడ్చినదనుకొనండి. అతడు ఆమెకు విడాకులు ఇవ్వవచ్చునన్నట్లుగా అర్థము చెప్పిరి. ఇంకా కొంతమంది "అమర్యాదకరమైనదనగా" వ్యభిచారమున్నట్లుగా ఊహించుకొనిరి. కాబట్టి వారు ఏ కారణము చేతనైనా ఒకడు తన భార్యను విడనాడవచ్చునా? అని అడిగిరి.

యేసు ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుచూ, విడాకులకు లేదా పరిత్యాగ పత్రములనేవి ఇప్పుడు మరియు ఎప్పుడును వివాహాన్ని దేవుని యొక్క సంకల్పంలో భాగములుగా లేవని చెప్పాడు. ప్రారంభమునుండి కూడా దేవుడు భార్యభర్తలు జీవితకాలమంతయు కలిసియుండాలని కోరుకున్నాడు. పరిసయ్యులడిగిన ప్రశ్నకు యేసు ఇచ్చే సమాధానము దేవుని యొక్క సంకల్పంలో విడాకులకు స్థానమే లేదని చెప్పుచున్నది. "దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను." ఒక జీవిత కాలానికి ఒక పురుషుడు, ఒక భార్యయే దేవుని యొక్క సంకల్పము.

అయినప్పటికి ఒక మినహాయింపు కలదు. పరిసయ్యులు యేసును పట్టువిడువకుండా ప్రశ్నించడంవలన యేసు అలా చెప్పుకుంటూ వెళ్ళి ఒకడు వ్యభిచారకారణముచేత తన భార్యను విడనాడి వేరొకరిని పెండ్లి చేసుకుంటే అతడు వ్యభిచారము చేసినవాడు కాడని చెప్పెను.[1] అప్పుడు వ్యభిచారకారణాన్ని బట్టి విడాకులు లేదా పరిత్యాగ పత్రము సమ్మతించబడినవి.

పరిస్థితులను బట్టి విడాకులు లేదా పరిత్యాగ పత్రములు సమర్ధించబడినప్పటికిని అవి కావాలని కోరబడలేదు. ఒక వేళ భార్యగాని, భర్తగాని, వ్యభిచారము చేస్తే భార్యగాని వ్యభిచారము చేసిన వారిని క్షమించినట్టయితే, ఆ జంట కలిసి జీవించుట కొనసాగించవచ్చును.

వ్యభిచార పాపాన్ని బట్టి పరిత్యాగ పత్రములు ఇవ్వవచ్చును అని చెప్పుటను బట్టి చూస్తే వ్యభిచారమనేది ఎంత ఘోరమైన పాపముగా పరిగణించబడినదో గమనించవచ్చు. కేవలము వ్యభిచారము మాత్రమే వివాహబంధాన్ని తెంచివేయు అవకాశమును కలిగివుంటుంది.

ఏది ఏమైనప్పటికి, అవి "వాక్యనుసారమైన పరిత్యాగ పత్రములు లేదా విడాకులైయుండవలెనని"[2] నొక్కి చెప్పవలసిన అవసరమున్నది. కొన్ని సార్లు క్రైస్తవులు భార్య భర్తలు కలిసియుండాలనే నియమాన్ని మరచిపోయి, వాక్యములో గల మినహాయింపును గూర్చి ఆలోచిస్తారు. వాస్తవంగా విడాకులనేవి యుండకూడదు. సంఘ సభ్యులు తమ విలువైన సమయాన్ని విడాకులు మరలా వివాహమనే వాటిని గూర్చి చర్చించుటలో తమ సమయాన్ని వృథా చేయరాదు మరియు వివాహము యొక్క స్థిరత్వమును గూర్చి బోధించుటను నిర్లక్ష్యము చేయరాదు.

విడాకులు మరియు మరలా వివాహమును గూర్చిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు సులువైనవిగా లేవు. విడాకులను గూర్చి బైబిల్ ఏమి చెప్పుచున్నదో తెలుసుకొన సాధ్యమే కానీ ప్రత్యేకమైనవారి విషయములో అటువంటి వాక్యానుసారమైన బోధను అన్వయించడం అనేది తరచూ కష్టముతో కూడినది. ప్రజలు అటువంటి చిక్కుముళ్ళలో చిక్కుకున్నప్పుడు వారిని తిరిగి ఎలా ఏకం చేయాలో నిర్ణయించుటకు సొలొమోను యొక్క జ్ఞానము అవసరమున్నది. ఒక సత్యము విషయంలో మాత్రము మనము ఖచ్చితమైనవారముగా ఉండవచ్చు. అది భార్య, భర్తలు తమ జీవితకాలమంతా కలిసియుండుటయనే నియమము.

క్రైస్తవ కోణంలో చూచినట్లయితే విడాకులలో "మంచిది" ఏదియు లేదు. వాక్యానుసారమైన విడాకులు సంభవించినను – ఆ ప్రత్యేకమైన విషయములలో కూడా భార్య భర్తలలో ఎవరో ఒకరు వ్యభిచారము చేసినవారిగా ఉన్నారు. కాబట్టి విడాకులలో "మంచిది" ఏదియు లేదు. వివాహము విడాకులతో అంతమవుట ఎంత విచారకరం. వాక్యానుసారము కాని విధానములో వివాహము ముగియుటయనేది ఎంత భయంకరమైనదో! అప్పుడు భార్య, భర్తలలో ఒకరు లేదా ఇద్దరు వివాహాన్ని గూర్చి దేవుని యొక్క చట్టమునకు అవిధేయులగుచున్నారు. అది

కూడా ఎంతో భయంకరమైనది.

విడాకులనేవి సమస్యకు పరిష్కారము కాదు. విడాకులనేవి అనేకమైన పరిష్కరించలేని సమస్యలను సృష్టించునటువంటి సమస్య. ఆర్థిక సమస్యలు, న్యాయపరమైన సమస్యలు, కుటుంబ సమస్యలు, మానసిక సమస్యలు, మరియు ఆత్మీయ సమస్యల విడాకుల – ప్రతిఫలమే. విడాకులు కేవలము భార్య భర్తలపై ప్రభావము చూపుటయే కాక, అవి వారి పిల్లలపై, కుటుంబాలపై, మరియు స్నేహితులపై, మొత్తము మీద సమాజమంతటిపై ప్రభావాన్ని చూపుతాయి.

విడాకులు పొందిన ఐదుగురు స్నేహితులు, తన భర్తకు విడాకులు ఇవ్వాలని అనుకుంటున్నటువంటి మరొక స్నేహితురాలుతో కలిసి పరస్పరము చర్చించుచున్నారు. ఆమెను విడాకులు తీసుకోవాలనే ప్రయత్నము విరమింపజేయుటకు, వారు విడాకులు పొందుటకు ముందు తెలుసుకొనియుండవలసినదని అనుకొనిన కొన్ని విషయాలతో ఆమె వద్దకు వచ్చిరి. ఆ జాబితాలో నీవు విడాకులిచినప్పుడు కొన్ని "సమస్యలను మరికొన్ని వాటికి బేరం ఆడుతాం" అనే వాస్తవము ఉన్నది. కొన్నిసార్లు చాలా సరసమైన మాటలు కూడా లోతైన గాయాలను ఏర్పరచును. విడాకుల వలన ఎల్లప్పుడు పర్యావసనము ఉండును. విడాకులు తీసుకున్న వ్యక్తి "చెడిపోయిన సరుకుగా" పరిగణించబడుతారు. ఇంకా, వారు నీ విడాకులు నిన్ను, మరియు నీ భర్తను మాత్రమే బాధించవుగానీ అవి మీ చుట్టు ఉన్న – స్నేహితులను, సంఘ సభ్యులను, కుటుంబ సభ్యులను మీ పిల్లలను కూడా బాధించును. విడాకులు "ఆర్థిక పరిస్థితిని కూడా ముక్కలు చేయును" అని వ్రాశారు.[3]

విడాకులనే రోగానికి మందు లేదు నివారణ ఒకటే మార్గం! విడాకుల తరువాత పిల్లలను ఏమి చేయాలి? మరియు ఆస్థి పాస్థులను ఏమి చేయాలి. వివాహమనే సమాజిక మరకను ఎలా భరించాలి? మరలా వివాహము చేసుకొను సమస్యను గురించి ఏమిటి? వీటన్నిటికి విడాకులు యివ్వకుండడమే పరిష్కార మార్గం.

విడాకులను ఎలాగు నిషేధించగలవు? ఈనాటి ప్రపంచములో, "వివాహ ప్రమాణాలను తేలికగా తీసుకొని సులువుగా విడిపోతారు," నీవు నీ జంట విడాకులకు వెళ్ళకుండ కలసి జీవితాన్ని ఎలా కొనసాగిస్తారు?

## వివాహము ఏవిధముగా స్థిరమైనదిగా యుండునో యేసు బోధించాడు

ఒక జంట తమ వివాహ బంధము స్థిరమైనదిగా ఉండునని నిశ్చయించుకొనులాగున యేసు యొక్క మాటలు రెండు విషయాలను సూచిస్తున్నాయి.

### వివాహము యొక్క శాశ్వతత్వాన్ని అంగీకరించండి

మొదట భార్య, భర్తలు వివాహము యొక్క శాశ్వితత్వాన్ని అంగీకరించవలసినవారై యున్నారు. "మరణము వరకు ఎడబాయక" అనే మాటలు చేసిన ప్రమాణాలమాటలలో భాగము మాత్రమే కాక వాటి యొక్క భావము హృదయములోనికి చొచ్చుకొని పోవలెను. భార్యాభర్తలు ఇరువురును *విడాకులనేవి తాము ఎన్నిక చేసుకొనవలసినవికావనే వాస్తవాన్ని తప్పక అంగీకరించాలి!*

వారు ఈ వాస్తవాన్ని గనుక అంగీకరించినట్లయితే సాధారణముగా సమస్యలు

తలెత్తినప్పుడు "మనము పరిష్కరించుకోలేని సమస్య తలెత్తింది, మనము విడాకులు తీసుకుందాము" అని చెప్పలేరు. దానికి బదులు సమస్య తలెత్తినప్పుడు వారు ఒక కథలో నక్కచే తరుమబడిన కుందేళ్ళను పోలియుందురు. రెండు కుందేళ్ళలో ఒకటి ఇంకొక దానిని ఇలా అడిగింది. "మనము ఈ నక్క బారి నుండి తప్పించుకొనగలమని నీవు అనుకొనుచున్నావా?" రెండవ కుందేలు సమాధానమిస్తూ మనము ఎట్టి పరిస్థితులలో "తప్పించుకోవాల్సిందే!"[4] వేరే గత్యంతరం లేదు అని చెప్పింది. వారిద్దరు నిజంగా వివాహము యొక్క శాశ్వతత్వాన్ని నమ్మినట్టయితే భార్యభర్తలు ఆ సమస్యను అధిగమించగలరు. ఎందుకు? ఎందుకనగా వారు తప్పక పరిష్కరించుకోవాలి. ఎందుకనగా, వారికి విడాకులనే మరొక తలంపు లేదు.

వివాహమనేది జీవితకాలమంత ఉండేటిదన్న వాస్తవానికి అంగీకరించుట ఒకడు తన భాగస్వామిని ఎంచుకొనుటకై ప్రభావము చూపవలసినదై యున్నది. వివాహము కొరకు భాగస్వామిని ఎంచుకొనేటప్పుడు ఒక యౌవ్వనస్తుడు భాగ అంధముగా మరియు ఆకర్షణీయంగా ఉన్న వారి కొరకు మాత్రమే చూడకూడదు. కానీ అతడు లేదా ఆమె "నేను నా మిగిలిన జీవితాన్ని ఈ వ్యక్తితో గడపవలెనా?" అని తనను తాను ప్రశ్నించుకొనవలెను. ఈ ఆలోచన యౌవ్వనస్తులు తప్పక కాబోయే భాగస్వామి సాధారణంగా వారికి కావాలని కోరుకొనే లక్షణాలలో కాక ప్రత్యేకమైన లేదా విభిన్నమైన అర్హతలను కలిగియున్నవారిగా మెచ్చుకొనులాగున పురికొల్పవలెను. వ్యక్తిత్వము, తెలివి తేటలు, కృషి, బాధ్యత, పవిత్రత, దయాగుణము, మొదలగునవన్ని కూడా కాబోయే భాగస్వామి యొక్క అంధము, శరీరాకారము మొదలగునవాటికంటే ఎక్కువ విలువగలవిగా ఎంచవలెను.

**వివాహములో ఐక్యత కొరకు పోరాడవలెను**

రెండవదిగా, వివాహపు జంట తమ యొక్క ఐక్యత కొరకు పోరాడవలెను. భార్యాభర్తల యొక్క ఐక్యతయనేది దేవుడు వివాహము కొరకు చేసిన ప్రణాళికలో భాగము. యేసుచే వర్ణించబడినట్లు ఆ ఐక్యతయనేది "విడిచిపెట్టుట," "అంటిపెట్టుకొని" యుండుట మరియు "ఒక్కటగుట" అనువాటిని కలిగియుంది.

*విడిచిపెట్టుట.* స్త్రీ, పురుషుడు తమ తల్లిదండ్రులను "విడిచిపెట్ట" వలసినవారై యున్నారు. సాధారణముగా ఈ విడిచిపెట్టుటయనేది శరీరసంబంధమైనది. క్రొత్తగా పెళ్ళి చేసుకున్నవారు తమ తల్లిదండ్రుల నుండి ఇంటిని విడిచి తాము సొంతగా జీవిస్తారు. వారు తమ తల్లిదండ్రుల నుండి వేరై జీవించినను జీవించకపోయినను, మానసికంగా మరియు, భావపూరితముగా తమ తల్లిదండ్రులను తప్పక "విడువవలెను." వారు తమ తల్లిదండ్రులపై ఆధారపడునట్లుగా చేసిన ముడులు విప్పవలసియున్నది. ఒకని యొక్క తల్లిదండ్రులు అతని జీవితమంతయు ప్రాముఖ్యమైన వారుగావుందురు. కానీ అతడు వివాహము చేసుకొనిన తరువాత అతని యొక్క ప్రాథమిక భక్తి, ప్రేమ, ఇక ఎన్నడును తల్లిదండ్రులకు చెందదు. ఒక భర్త యొక్క లేదా భార్య యొక్క మొదటి చింతన తన వివాహ భాగస్వామిని (దేవుని తరువాత) గురించిన చింతయై యుండాలి, తన తల్లిదండ్రులను గూర్చి కాదు.

స్త్రీ పురుషుడు వివాహము తరువాత తమ తల్లిదండ్రులను విడిచిపెట్టాలనే వాస్తవము *వివాహము పయోజనులకనే విషయాన్ని వ్యక్త పరుస్తుంది!* వివాహమనేది, తమకు తాము స్వయంగా జీవించగల శక్తి, స్వయంగా నిర్ణయాలు చేయగల రోజు వారి గృహ

సంబంధమైన బాధ్యతలను నెరవేర్చగలుగుటకు చాలినంత అనుభవము కలిగిన వారి మధ్య జరుగవలసినది.

*అంటిపెట్టుకొనుట.* వివాహము చేసికొనినవారు ఒకరికొకరు "అంటిపెట్టుకొని" యుండవలసినవారైయున్నారు (ఆదికాండము 2:24; KJV). ఈ క్రియాపదము యొక్క భావమేమనగా, వారు "జతపరచబడవలసినవారై యున్నారు" (ఆదికాండము 2:24; మత్తయి 19:5; NASB; NRSV). "పురుషుడు తన భార్యను హత్తుకొనును" అని NIV తర్జుమా చేయుచుండగా AB దీనికి మరికొంత చేరుస్తూ "పురుషుడు తన భార్యను గట్టిగా హత్తుకొనును" (విడదీయని విధముగా జతపరచడం). కాబట్టి *వివాహమనేది కలిసియుండుటను కలిగియుంది.*

కొన్ని సార్లు భార్య, భర్తలు తప్పని సరి పరిస్థితులలో వేరువేరుగా ఉండవలసివస్తుంది. కొన్ని సార్లు సువార్తికులు దేవుని పని నిమిత్తం దూరం వెళ్ళవలసివస్తుంది. భార్య ముసలివారైన తల్లిదండ్రులను చూడటానికి, వారికి సహకరించటానికి లేదా పిల్లలను మనమళ్ళను మనమరాళ్ళను చూడటానికి, వెళ్ళవలసియుండవచ్చు. భర్త వ్యాపారము పనిపై వెళ్ళవలసియుండవచ్చు. అటువంటి ఎడబాటు ఒక మినహాయింపుగానే యుండాలి తప్ప నియమముగా లేదా తప్పనిసరియున్నట్టుగా ఉండరాదు. అసలు వివాహాన్ని దాని యొక్క స్వభావాన్ని బట్టి చూస్తే ఇద్దరు మనుష్యులు కలిసి జీవించుట, కలిసి పనిచేయుట, కలిసి భోజనము చేయుట, కలిసి ఆడుకొనుట మరియు ప్రత్యేకంగా క్రైస్తవులకైతే – కలిసి ఆరాధించుట, కలిసి ప్రార్థించుట కాబట్టి భార్యభర్తలు కలిసి గడిపే సమయాలకొరకు సమయాన్ని ఏర్పాటు చేసుకొనవలెను. వారు కలిసి సంతోషముగా గడపగలిగే భావాన్ని మరియు అలవాట్లను పెంచుకొనవలెను.

*ఒకటగుట.* వివాహపు జంట "ఒక్కటవవలసినవారై" యున్నారు. మత్తయి 19:5 మరియు (ఆదికాండము 2:24) వాక్యాభాగములో "వారిద్దరు ఏక శరీరముగా" ఉందురని చెప్పిన మాటలు బహుశా భార్య, భర్తలు లైంగిక కార్యకలాపములలో "ఒక్కటగుటను" గూర్చి చూచి యుండవచ్చు. వివాహమనే దానిలో లైంగికముగా ఏకమగుటనేది చేర్చబడింది.

వివాహములో, భార్య, భర్తలు *శారీరకముగా* లేదా లైంగీకముగా ఒక్కటగుటయే గాక న్యాయపరమైన లేదా చట్టపరంగా కూడా ఒక్కటగుచున్నారు. ప్రభుత్వపరమైన పన్నుల విషయంలో వారు ఒకరుగానే పరిగణించబడుచున్నారు. వారి వారి లక్ష్యాలలో, ఉద్దేశాలలో, గమ్యాలలో కూడా ఒక్కటిగా ఉండవలెను. బహుశ అన్నింటికంటే పైగా భార్య, భర్తలిరువురును *ఆత్మీయంగా* ఒక్కటవ్వవలసిన అవసరమున్నది. వివాహ బంధములో భార్య, భర్తలు ఒక్కటిగా వుండుటకు వారు విశ్వాసులైన క్రైస్తవులుగా యుండుటకు చేసుకున్న ఒప్పందము కంటే మరేదియు ఎక్కువగా వారికి సహకరించదు.

తరువాత వివాహమనేది, ఇద్దరు వ్యక్తులు "ఇక మీదట ఇద్దరు కాక ఒక్కరిగా" యుండుటకు వారికి వారు స్వయముగా కలిసి చేసుకొనే ప్రక్రియ. వివాహ పరిభాషలో భార్య యొక్క గానీ, భర్త యొక్క గానీ "నేను" "నాది" మరియు "నా యొక్క" అనే మాటలు వారిద్దరి యొక్క "మేము" "మాకు" "మీది" అనే మాటలకంటే తక్కువ ప్రాధాన్యమైనవిగా మారిపోతాయి. ఈ ఆలోచనలను మనసులో చిత్రీకరించబడిన ఈ విధమైన ఐక్యత దానంతట అదే సులువుగారాదు. దీనిలో గమనించదగిన నిస్వార్థము, ఎక్కువ సహకారము, మరియు

తరచు ఒక్కరి యొక్క అభిప్రాయాలకు, ఆలోచనలకు, కోరికలకు ఒకరికొకరు లోబడుట మరియు ఇరువురి యొక్క మంచి కొరకు సమానమైన హక్కులు చేర్చబడియున్నాయి.

## ముగింపు

విడాకులు పొందినవారిని గూర్చిన విషాదగాథలు ఎన్నో కలవు. తమ భర్తను విడిచి పెట్టుటను బట్టి యౌవ్వన స్త్రీలు తమ పిల్లలతో పేదరికానికి దిగజారిరి. వారి బట్టకొరకు, తిండికొరకు, గూడుకోసము, తమ పిల్లల సంరక్షణ కొరకు ఎంతగానో శ్రమపడుచున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు తాము ఒక్కరే కావలసిన ప్రేమను అందిస్తు శ్రమపడుచున్నారు. వారు తమ పిల్లల యొక్క అవసరాలను తీర్చడానికి తరచూ వారివారి మానసిక మరియు భావోద్యేగ అవసరాలను నిర్లక్ష్యం చేయుచున్నారు. పురుషులు రెండు కుటుంబాలను కలిగి యుండుటను బట్టి వారికి తమ మనోవర్తిని చెల్లించుటకు కష్టమైన సమయాన్ని కలిగియుండిరి. కొన్నిసార్లు తాము చాలా బాగా ప్రేమించిన పిల్లలతో చాలా కొద్ది సమయాన్ని మాత్రమే గడిపే అవకాశాన్ని కలిగియుంటున్నారు. ఏ కారణము చేతనైనా విడాకులు తీసుకొనడము వలన చివరికి మిగిలేది విషాదమే.

నీవు వివాహము చేసుకొనేటప్పుడు నీవెట్లు విడాకులను తప్పించుకొనగలవు? దేవుని యొక్క సంకల్పాన్ని అనుసరించు! వివాహము యొక్క స్థిరత్వాన్ని అంగీకరించు, మరియు మీ భాగస్వామితో ఐక్యత కొరకు పనిచేయి.

---

సూచనలు

[1]ఈ వాక్య భాగమునకు వేరోక భాషాంతరములు ఆలోచించబడ్డాయి, ఇక్కడ ఆలోచించిన ఈ కారణము సర్వసాధారణమైనదిగా మరియు యేసు యొక్క సాధారణ అర్థాన్ని ప్రతిబంబించిన్నట్లుగా కనబడుచున్నది. [2]ఈ వాక్య భాగము, భాగస్వామి వ్యభిచారము చేశారు కాబట్టి అమాయకులైన వారు అనగా భార్య, భర్తలలో వ్యభిచారము చేయనివారు విడాకులు పొందుటను సూచించుచున్నది. [3]Georgia Shaffer, "What I Wish I'd Known Before I Got Divorced," http://www.christianitytoday.com/mp/2005/002/7.46.html. [4]"We gotta" అనునది అమర్యాదకరమైన లేదా బూతు మాట. దాని అర్థం "మనము తప్పక చేయాలి" ("We gotta") అని చెప్పుట. విషయమేమిటంటే, దీనికి ప్రత్యామ్నాయము లేదు అనుటయే!